## పేద మహిళ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**బాపట్ల - నవ భూమి :** అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన మరియమ్మ అంత్యక్రియలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలోని బేతని కాలనీ చెందిన మరియమ్మ అనే మహిళ అకస్మాత్తుగా మృతి చెందడంతో మన ఆర్గనైజేషన్ తరపున మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈమె భర్త గత రెండు సంవత్సరాల క్రితం మరణించి ఉండగా వీరికి ఇద్దరు ఆడపిల్లలు పేదరికంలో ఉండటంతో ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ పిలుపు మేరకు మట్టి ఖర్చులకు సహాయం చేశామన్నారు. ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని కార్యదర్శి బత్తుల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు సుభాని, బండ్రెడ్డి అంకమ్మరావు, విన్నకోట శ్రీనివాసరావు, రాబర్ట్ వెస్లీ, తన్నీరు గోపి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కలిసిన మండూరు సహకార సంఘం

### బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్



**దెందులూరు జూన్ 26 నవభూమి** ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలుగుదేశం పార్టీ దెందులూరు నియోజకవర్గం ముఖ్య నాయకులు గౌడ్ సంఘం దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు, మండూరు సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ లో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు మరియు నారాయణ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ శ్రీ పొంగూరు నారాయణ ని మర్యాద పూర్వకంగా కలిసి బోకే ను అందజేసిన కొనకళ్ల శివమణి గౌడ్

## మేదిని రావు పాలెంలో పొలం పిలిచింది కార్యక్రమంలో నిర్వహించిన అధికారులు






**దెందులూరు జూన్ 26 నవభూమి** ప్రభుత్వం అందించే పథకాలను సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకుంటూనే కొత్త కొత్త యాజమాన్య పద్ధతుల్లో తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తూ ముందుకు వెళ్లాలని దెందులూరు వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మేదినరావుపాలెం గ్రామంలో స్థానిక వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువు రైతులతో పాటు వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు రైతులు మేదినరావుపాలెం గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలి

### ప్రభుత్వ ఉపాధ్యాయులు చక్కగా విద్యార్థులకు విద్యాబోధన


### మండల విద్యాశాఖ అధికారి వరప్రసాద్



**దెందులూరు జూన్ 26 నవభూమి** ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తూ క్రమశిక్షణ కలిగిన విద్య అందిస్తున్నారని దెందులూరు మండల విద్యాశాఖ అధికారి ఆకేళ్ల వెంకట వరప్రసాద్ అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గోపన్నపాలెం లో విహాన్ అనే విద్యార్థిని మహిళా టీచర్ చేతి మీద కొట్టడం వల్ల గాయపడినట్లు పత్రిక ల లో వచ్చినది. అందుమీదట ఈ రోజున ఉన్నతాధికారుల ఆదేశాల మేర పాఠశాల ను సందర్శించి విచారణ జరిపిన తరువాత విద్యార్థులు విరామ సమయంలో ఆడుతున్నపుడు తమలో తాము గొడవపడి లోకేష్ అనే 3వ తరగతి విద్యార్థి దెబ్బ తిన్న విద్యార్థి విహాన్ ను తోపులాట లో తోసివేసినందున ఆ విద్యార్థి యొక్క చేయి వాచి హాస్పిటల్ లో చేర్చినట్లు విద్యార్థుల ను ,తల్లిదండ్రుల ను విచారణ వల్ల నిర్ధారణ అయినది. మరియు తల్లిదండ్రులు నిజం అర్థం చేసుకుని ఎమ్మెల్సీ కేసును వాపసు తీసుకోవటం కూడా జరిగినదని మండల కే శాఖ అధికారి వరప్రసాద్ తెలిపారు

## తాసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు

**పెద్దపంజాణి నవభూమిన్యూస్ జూన్ 26** పెద్దపంజాణి మండలం తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన హనుమంతు నాయక్‌ను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హంగేరి ఓబులరాజు మరియు, పెద్దపంజాణిమండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి స్వాగతం పలికారు ఈ సందర్భంగా మండల నాయకులు అమర్ నారాయణ. సూరి రాజన్న. ముని వెంకటప్ప. రంగప్ప సుబ్రహ్మణ్యం నరసింహులు. నాగరాజు లు మాట్లాడుతూ మండలంలో పేదలు వ్యవసాయ కార్మికుల సమస్యలు రెవెన్యూ పరంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా తాసిల్దారు గారు మాట్లాడుతూ ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులో చేర్పులు మార్పులు అడ్రస్ మార్పులు ఫోన్ నెంబర్ నమోదు వంటి ఆప్షన్స్ ఇప్పుడు వచ్చాయి మీరు లాయర్ దగ్గర డిక్లరేషను అవసరం లేదు ఖర్చు లేకుండా మా ద్వారా డిక్లరేషన్ పొందవచ్చని తెలిపారు ఈ అవకాశాన్ని పేద ప్రజలందరూ వినియోగించుకొని మార్పులు చేర్పులు రేషన్ కార్డులలోను ఆధార్ కార్డులలోను చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో జై వెంకటరమణ ఆర్ ముని వెంకటప్ప, కే రమేష్ సురేంద్ర రెడ్డప్ప మనీ, లతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పాల్గొన్నారు



## వైద్యాధికారులకు ఆర్‌బిఎస్‌కే

# బాలల ఆరోగ్య స్క్రీనింగ్‌పై శిక్షణా కార్యక్రమం

**అనంతపురం జూన్ 26 నవభూమి** పుట్టుకతో వచ్చే శారీరక, మానసిక లోపాలను తొందరగా గుర్తించి సముచిత వైద్య సేవలు అందించేందుకు జిల్లా స్థాయిలో వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా త్వరిత చికిత్స కేంద్రం నందు బాలలకు అందిస్తున్న 4డి సేవలను జిల్లాస్థాయి వైద్యాధికారులకు అందరికీ వివరించడమైనది .ఇందులో ప్రధానంగా 4 డి అనగా జనన లోపాలు, పోషకాహార లోపాలు, వ్యాధులు,అభివృద్ధిలో జాప్యం వికలాంగత్వం) పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. శిక్షణా కార్యక్రమ ముఖ్యాంశాలు:ప్రాథమిక గుర్తింపు:0-18 సంవత్సరాల వయసులోని పిల్లల్లో పుట్టుకతో వచ్చే సమస్యలను ఎలా గుర్తించాలి అనే దానిపై వివరంగా శిక్షణ ఇవ్వబడింది. తదుపరి సూచనలు:పుట్టుకతో వచ్చిన లోపాలను గుర్తించిన పిల్లలను ఎలా డి ఈ ఐ సీ కు రిఫర్ చేయాలి, అక్కడ వారు పొందే సేవలు %-% స్పీచ్ థెరపీ, ప్రవర్తనా చికిత్స, ఫిజియోథెరపీ, ఆడియాలజీ, కౌన్సిలింగ్ మొదలైనవి వివరించడమైనది కేస్ స్టడీల ఆధారంగా శిక్షణ:డిఈ ఐ సి నిపుణులు వివిధ కేసుల ప్రాతిపదికన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం తదుపరి చికిత్సల కొరకు రెఫరల్ మరియు ఫాలో అప్ సర్వీసెస్ అందించడం జరుగుతుంది .ప్రతి చిన్నారికి సమగ్ర ఆరోగ్య పరీక్షలతోపాటు తగిన మార్గదర్శకాలు పాటిస్తూ అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ఆర్ బి ఎస్ కే విజయవంతంగా అమలవుతోంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ బి దేవి, ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి డాక్టర్ జి. నారాయణస్వామి






ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నాము. ఈ కార్యక్రమంలో డి ఈ ఐ సి వైద్యాధికారి జగదీష్ నాయక్ మేనేజర్ డి. రజిత సిబ్బంది పాల్గొన్నారు.

## భీమడోలులో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

### భీమడోలు ఇన్చార్జ్ ఎంపీడీవో శర్మ పంచాయతీ కార్యదర్శి తనుజా పిలుపు

**దెందులూరు జూన్ 26 నవభూమి** డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతిఒక్కరు కృషి చెయ్యాలని భీమడోలు ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ, దెందులూరు ఇంచార్జ్ ఎంపిడిఓ శర్మ భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనూజా పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం 5గంటలకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని భీమడోలులో స్థానిక ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర కళాశాల విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ఆంధ్రప్రదేశ్ పేరిట అవగాహన ర్యాలీని గ్రామపురవిధులలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భీమడోలు జంక్షన్ లో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ కు వ్యతిరేకంగా విద్యార్డులు నినాదాలు చేసారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్బంగా సిఐ విల్సన్, ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భీమడోలు తహసీల్దార్ రమాదేవి, సిఐ యూజే విల్సన్, ఎస్ఐ వై సుధాకర్, ఎక్సైజ్ ఎస్ఐ శివధార్, ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మితనూజా ఏఎంసి ఛైర్మన్ గిరి, కూటమి నాయకులు యుగంధర్, బాబీ పాల్గొన్నారు.







## జిల్లా మినరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులను

# వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, జూన్ 26 నవభూమి** జిల్లా మినరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ కు సంబంధించిన మేనేజ్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ కు సంబంధించి 2024-25 లో 116 పనులను 11 కోట్ల 72 లక్షల రూపాయలతో మంజూరు చేయడం జరగగా, ఇప్పటివరకు 10 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 106 పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే అత్యధిక ప్రాధాన్యత కింద 4 కోట్ల రూపాయలతో 27 పనుల కోసం ప్రతిపాదనలు రావడం జరిగిందని, చెక్ లిస్ట్ ప్రకారం సంబంధిత పనులకు సంబంధించిన నివేదికలను ఆయా శాఖల అధికారులు అందజేయాలన్నారు. ఇతర ప్రాధాన్యతల కింద 65 కోట్ల రూపాయలతో 61 పనులకు ప్రతిపాదనలు రావడం జరిగిందన్నారు. అత్యధిక ప్రాధాన్యత పనులకు అనుమతులు మంజూరు చేసిన తర్వాత ఇతర ప్రాధాన్యత పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రతి రూపాయి ఖర్చుని



మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్ కింద మంజూరైన పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంతకుముందు మంజూరైన పనులకు సంబంధించి మొదలుపెట్టని పనులను క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులు తనిఖీ చేసి ఆ పనులు చేపట్టాలో లేదో అనేది ప్రతిపాదనలు చేయాలని, వారం రోజుల్లోపు తనిఖీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మైన్స్ ఏజి ఆదినారాయణ, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదు

- వైసిపి నేతలు ఆరోపణలు చేయడం తగదు
- కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు
- ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని వ్యాపారాలు చేయలేదు
- స్టాంపుల కుంభకోణంలో భాగస్వాములు అందరిని బయటికి తీస్తాం



**అనంతపురం జూన్ 26 నవభూమి బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కళ్యాణదుర్గం టీడీపీ సీనియర్ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదు. ఈ స్టాంప్ కుంభకోణంలో భాగస్వాములు అందరిని బయటకు తీయిస్తాం. ఎమ్మెల్యే పదవిని అడ్డు పెట్టుకుని వ్యాపారాలు చేయలేదు. వ్యాపారాలు చేసిన తరువాత ప్రజాసేవ చేస్తూ రాజకీయాల్లోకి వచ్చాను ముందుగా ఈ విషయంలోఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరు గమనించాలి..స్టాంపులు స్కామ్ జరిగిందన్నది నిజం.. ఈ విషయాన్ని ఎస్సార్సీ కంపెనీ బయట పెట్టె వరకు ఎవరికీ తెలియదు. మేము బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్నాం కాబట్టి.. మాలో ఎలాంటి తప్పు లేదు కాబట్టి దీన్ని మేము బయటపెట్టాము.. మేము తప్పు చేసుంటే ఎందుకు దీని గురించి ఇంత ఓపెన్ గా మాట్లాడుతాము..యర్రప్ప ఆలియాస్ మీ సేవా బాబు గవర్నర్, లోకేష్, నాతో ఫొటోలు దిగటం తప్పు అయితే.. మీ నాయకుడు జగన్ పై 11 ఈడీ కేసులు ఉండి 16 నెలలు జైల్లో ఉండి వచ్చి ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులతో ఫొటోలు దిగుతాడు తప్పు కాదా, నువ్వెళ్ళి ఆయనతో ఫొటోలు దిగితావ్ మరి తప్పు కాదా..యర్రప్ప మా పార్టీ కార్యకర్త కాదని మేము ఎక్కడ చెప్పలేదు.. మా పార్టీ కార్యకర్త కాబట్టే ఫొటో దిగాడు. ఎంత నాతో ఉన్నంత మాత్రాన యర్రప్ప తప్పుడు పనులు చేస్తే వెనకేసుకు రాలేదు. ఎస్సార్సీ సంస్థ సాదారణ ఆడిట్ లో భాగంగా డాక్యుమెంట్ల పరశీలిస్తున్న తరుణంలో ఈ స్టాంపులు తప్పు జరిగిందని మొదట పోలీసులకు పిర్యాదు చేసింది ఎస్సార్సీ సంస్థ. అప్పటి వైసీపీ ప్రభుత్వంలోని స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ద్వారా కర్నూల్ కు చెందిన నర్సిరెడ్డి, సాంబశివరెడ్డి రాష్ట్ర ఏజెన్సీ బాధ్యతలు తీసుకున్నారు. అందులోనే కళ్యాణదుర్గంలో యర్రప్ప అలియాస్ బాబు ఏజెన్సీ తీసుకున్నారు.. మీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఏజెన్సీ తీసుకున్న నర్సిరెడ్డి, సాంబ శివారెడ్డిల ద్వారా మీరే చేయించారా.. ఈ యర్రప్ప అలియాస్ మీసేవా బాబునుకూడా మీరు పావులా వాడుకుని ఇలా తప్పు చేయించి మాపై నిందలు వేసేందుకు మా దగ్గరకు నువ్వే పంపావా రంగయ్య...హత్యలు చేసి డోర్ డెలివరీ చేసే నాయకత్వం మాది కాదు.. అభివృద్ధి చేయడమే మా అజెండా...మీ సాక్షి పత్రిక వివేకానంద రెడ్డి హత్యను గుండెపోటని, బాత్రూంలో జారీ పడ్డాడని చెబితే ఆయన కూతురే సీబీఐ విచారణ కోరింది అంటే మీరు అర్థం చేసుకోవచ్చు మీరు, మీ నాయకుడు పనితీరు..ఎదో ఒక రకంగా కళ్యాణదుర్గం ప్రాంతం అభివృద్ధిని అడ్డుకోవడం కోసమే వైసీపీ కుట్ర పన్నుతోంది..మా ముఖ్యమంత్రి సిట్ వేస్తారా.. సీబీఐ ఎంక్వయిరీ వేస్తారా.. ఈడీ విచారణ చేస్తారా అన్నది ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి నిర్ణయిస్తారు. ఎక్కడైనా ఇలాంటివి జరిగినట్లు ఎవరికైన తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి..గత పదిరోజుల నుంచి కర్నూల్ కి చెందిన సంస్థ ప్రతినిధులు వచ్చి విచారణ చేశారని అయితే ఆ విచారణకు సంబంధించిన రిపోర్టు పోలీసులకు కానీ, కమీషనర్ కానీ ఇవ్వకుండా ఉన్నారంటే, ఇందులో వారు కూడా భాగస్వాములు అయి ఉండవచ్చు వారి మీద కూడా పోలీసులకు పిర్యాదు చేస్తాం..డైవర్సన్ పాలిటిక్స్ లో భాగమే ఈ దుష్ప్రచారం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు.

అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కళ్యాణదుర్గం టీడీపీ సీనియర్ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదు. ఈ స్టాంప్ కుంభకోణంలో భాగస్వాములు అందరిని బయటకు తీయిస్తాం. ఎమ్మెల్యే పదవిని అడ్డు పెట్టుకుని వ్యాపారాలు చేయలేదు. వ్యాపారాలు చేసిన తరువాత ప్రజాసేవ చేస్తూ రాజకీయాల్లోకి వచ్చాను ముందుగా ఈ విషయంలోఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరు గమనించాలి..స్టాంపులు స్కామ్ జరిగిందన్నది నిజం.. ఈ విషయాన్ని ఎస్సార్సీ కంపెనీ బయట పెట్టె వరకు ఎవరికీ తెలియదు. మేము బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్నాం కాబట్టి.. మాలో ఎలాంటి తప్పు లేదు కాబట్టి దీన్ని మేము బయటపెట్టాము.. మేము తప్పు చేసుంటే ఎందుకు దీని గురించి ఇంత ఓపెన్ గా మాట్లాడుతాము..యర్రప్ప ఆలియాస్ మీ సేవా బాబు గవర్నర్, లోకేష్, నాతో ఫొటోలు దిగటం తప్పు అయితే.. మీ నాయకుడు జగన్ పై 11 ఈడీ కేసులు ఉండి 16 నెలలు జైల్లో ఉండి వచ్చి ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులతో ఫొటోలు దిగుతాడు తప్పు కాదా, నువ్వెళ్ళి ఆయనతో ఫొటోలు దిగితావ్ మరి తప్పు కాదా.. యర్రప్ప మా పార్టీ కార్యకర్త కాదని మేము ఎక్కడ చెప్పలేదు.. మా పార్టీ కార్యకర్త కాబట్టే ఫొటో దిగాడు. ఎంత నాతో ఉన్నంత మాత్రాన యర్రప్ప తప్పుడు పనులు చేస్తే వెనకేసుకు రాలేదు. ఎస్సార్సీ సంస్థ సాదారణ ఆడిట్ లో భాగంగా డాక్యుమెంట్ల పరశీలిస్తున్న తరుణంలో ఈ స్టాంపులు తప్పు జరిగిందని మొదట పోలీసులకు పిర్యాదు చేసింది ఎస్సార్సీ సంస్థ. అప్పటి వైసీపీ ప్రభుత్వంలోని స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ద్వారా కర్నూల్ కు చెందిన నర్సిరెడ్డి, సాంబశివరెడ్డి రాష్ట్ర ఏజెన్సీ బాధ్యతలు తీసుకున్నారు. అందులోనే కళ్యాణదుర్గంలో యర్రప్ప అలియాస్ బాబు ఏజెన్సీ తీసుకున్నారు.. మీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఏజెన్సీ తీసుకున్న నర్సిరెడ్డి, సాంబ శివారెడ్డిల ద్వారా మీరే చేయించారా.. ఈ యర్రప్ప అలియాస్ మీసేవా బాబునుకూడా మీరు పావులా వాడుకుని ఇలా తప్పు చేయించి మాపై నిందలు వేసేందుకు మా దగ్గరకు నువ్వే పంపావా రంగయ్య...హత్యలు చేసి డోర్ డెలివరీ చేసే నాయకత్వం మాది కాదు.. అభివృద్ధి చేయడమే మా అజెండా...మీ సాక్షి పత్రిక వివేకానంద రెడ్డి హత్యను గుండెపోటని, బాత్రూంలో జారీ పడ్డాడని చెబితే ఆయన కూతురే సీబీఐ విచారణ కోరింది అంటే మీరు అర్థం చేసుకోవచ్చు మీరు, మీ నాయకుడు పనితీరు..ఎదో ఒక రకంగా కళ్యాణదుర్గం ప్రాంతం అభివృద్ధిని అడ్డుకోవడం కోసమే వైసీపీ కుట్ర పన్నుతోంది..మా ముఖ్యమంత్రి సిట్ వేస్తారా.. సీబీఐ ఎంక్వయిరీ వేస్తారా.. ఈడీ విచారణ చేస్తారా అన్నది ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి నిర్ణయిస్తారు. ఎక్కడైనా ఇలాంటివి జరిగినట్లు ఎవరికైన తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి..గత పదిరోజుల నుంచి కర్నూల్ కి చెందిన సంస్థ ప్రతినిధులు వచ్చి విచారణ చేశారని అయితే ఆ విచారణకు సంబంధించిన రిపోర్టు పోలీసులకు కానీ, కమీషనర్ కానీ ఇవ్వకుండా ఉన్నారంటే, ఇందులో వారు కూడా భాగస్వాములు అయి ఉండవచ్చు వారి మీద కూడా పోలీసులకు పిర్యాదు చేస్తాం..డైవర్సన్ పాలిటిక్స్ లో భాగమే ఈ దుష్ప్రచారం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు.

# బాపట్లకు చేరుకున్న ప్రపంచ మొక్కల యాత్రికుడు ముత్తు సేల్వాన్

**బాపట్ల - నవభూమి :** ప్రాణవాయువు అందక ఎవరూ మృతి చెందకూడదన్న లక్ష్యంతో తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన ముత్తు సెల్వన్ సైకిల్‌పై ఆసియా దేశాల పర్యటనకు శ్రీకారం చుట్టాడు.ఈ పర్యటనలో భాగంగా గురువారం బాపట్ల చేరుకున్నారు.కొవిడ్ సమయంలో ఆక్సిజన్ లేకుండా చాలామంది మృత్యువాత పడడం నన్ను తీవ్రంగా కలచి వేసిందని దీంతో 2021 డిసెంబరులో ఈ యాత్రను ప్రారంభించనన్నారు.దారిపొడవునా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలోనే మన దేశంతో పాటు నేపాల్,బంగ్లాదేశ్, మయన్మార్ తదితర ప్రాంతాలకు వెళుతున్నారన్నారు.రోజుకు 50 కిలోమీటర్ల ప్రయాణిస్తున్నా ఏకంగా 39,900 వేలు కిలోమీటర్ల నా ప్రయాణంలో 10 లక్షల మొక్కలు నాటనున్నాని ఇప్పటి వరకు 4.55 లక్షల మేర మొక్కలు నాటినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ముత్తు సెల్వన్‌కి జనసేన పార్టీ సినియర్ నాయకులు కారుమూరి అంజనేష్,టిడిపి నాయకులు ఐయినంపూడి శాలెం రాజు,అడే వంశీ,అల్లం గోపికృష్ణ,మందపాటి ఆంధ్రయ, భోగిరెడ్డి రమేష్ రెడ్డి,కర్పూరపు రామారావు,వేమవరపు విజయ్ కుమార్,చేజర్ల సతీష్,గుర్రపుశాల జోషి తదితరులు అభినందనలు తెలిపారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ అవార్డుల ప్రధా నోత్సవం





**బాపట్ల - నవభూమి :** బాపట్ల, జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలను విస్తరింప చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపు నిచ్చారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఇండియన్ రెడ్ క్రాస్ అవార్డుల ప్రధా నోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో రెడ్ క్రాస్ సేవలు వెలకట్టలేనివున్నారు. రెడ్ క్రాస్ సభ్యత్వల నమోదుతో రాష్ట్రంలో బాపట్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చింద న్నారు. గవర్నర్ చేతుల మీదుగా "రెడ్ క్రాస్ బెస్ట్ అవార్డు" అందుకోవటం గర్వంగా ఉంద న్నారు.రెడ్ క్రాస్ సభ్యత్వాల నమోదు లో రాష్ట్రంలోనే ప్రధమస్థానం నిలిచామన్నారు. కృష్ణానది వరదల సమయంలో వరద బాధితులకు రెడ్ క్రాస్ బృదం అందించిన సేవలు భేష్ అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు ఎంతో సహాయంగా ఉన్నయన్నారు.ప్రపంచంలో రెడ్ క్రాస్ మంచి స్వచ్ఛంద సంస్థఅని అన్నారు. విపత్తులు, అత్యవసర సమయాల్లో రెడ్ క్రాస్ సేవలు అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్యం , సంరక్షణలో రెడ్ క్రాస్ ముందు ఉంటుందని ఆయన అన్నారు. సభ్యత్వల నమోదు లో ముఖ్య పాత్ర పోషించిన అధికారులకు జిల్లా కలెక్టర్ జ్.వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ , అవార్డులను ప్రధానం చేశారు .ఈ సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షుడు నారాయణ బట్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యంపై కేసు నమోదు : ఎస్సై ధనుంజయ రెడ్డి



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ జూన్ 26** పెద్దపంజాణి మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పూజిత(17) ఈనెల 20 వ తేదీ మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి పోయింది. బాలిక కుటుంబీకులు చుట్టుపక్క గ్రామాల్లో బంధువుల ఇళ్లల్లో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో బాలిక తల్లి రాధమ్మ గురువారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేసింది బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ధనంజయ రెడ్డి తెలిపారు

## విద్యార్థినికి చదువు కోసం సాయం అందించిన టిడిపి నేత ఓంకార్ రెడ్డి



**అనంతపురం జూన్ 26 నవభూమి** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తనకు ఆదర్శమని టీడీపీ నేత ఓంకార్ రెడ్డి తెలిపారు. 42వ డివిజన్ కు చెందిన టిడిపి సానుభూతి పరుడు రవి కుమార్తె సాయి ప్రియ చదువు కోసం ఓంకార్ రెడ్డి 10 వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. నేడు అర్బన్ టిడిపి కార్యాలయం నందు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్ చేతులమీదుగా ఓంకార్ రెడ్డి ఈ సాయాన్ని అందించారు. భవిష్యత్తులో చదువుకు సంబంధించి ఎలాంటి సాయం కావాలన్న అందిస్తానని ఓంకార్ రెడ్డి తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదర్శంగా తీసుకుని 42వ డివిజన్ లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఓంకార్ రెడ్డి పేర్కొన్నారు.

## రెడ్ క్రాస్ మెంబర్ షిప్ డ్రైవ్‌లో బాపట్ల పురపాలక సంఘం జిల్లాలో ప్రథమ స్థానం


**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము వద్ద గురువారం ఉదయం రెడ్ క్రాస్ మెంబర్ షిప్ డ్రైవ్ లో బాపట్ల పురపాలక సంఘం జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన ఈసందర్భంగా అందుకు విశేష కృషి చేసిన బాపట్ల మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి ని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అవార్డు, ప్రశంసాపత్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమములో రెడ్ క్రాస్ బాపట్ల ప్రెసిడెంట్ బి. నారాయణ భట్టు , రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.



# అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం

- ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో పనిచేస్తే సుధీర్ఘ సమస్యకు పరిష్కారం లభించినట్లే
- సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజా ప్రతినిధులకు ముందుస్తుగా సమాచారం ఇవ్వండి
- గ్రామాల్లో తాగునీరు,విద్య ,వైద్యం, ఉపాధి రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంత పురం జూన్ 26 నవభూమి** మనమంతా కలిసికట్టుగా ఎంతో బాధ్యతాయుతంగా గ్రామాలను అభివృద్ధి చేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు పిలుపునిచ్చారు. శ్రీ సత్య సాయి జిల్లా నల్లమాడ మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి గురువారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాలనుంచి ప్రభుత్వ కార్యాలయాలకు సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులకు ఆ సమస్యపై క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్య కూడా మంచి ఆలోచనతో పని చేస్తే ఆ సమస్యకు సగం పరిష్కారం లభిస్తుందని అందుకు ఉదాహరణ గోపే పల్లి తండా లో సుదీర్ఘకాలంగా సమస్యగా ఉన్న చుక్కల భూములకు తగిన చర్యలు తీసుకొని వాటికి మూడు రోజుల్లో పరిష్కారం చూపిన తహసిల్దార్ రంగనాయకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాలను స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు వీటిపై అవగాహన కల్పించకపోతే ప్రజల్లోకి ఎలా తీసుకెళ్తారని ప్రభుత్వ అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. గ్రామాల్లో విద్యుత్ ,త్రాగునీరు ,వైద్యం ,పారిశుధ్యం ,ఉపాధి హామీ పనులు సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులపై ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా విద్యుత్తు, త్రాగునీరు విషయంలో ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. రైతులకు మంజూరు చేసిన ట్రాన్స్ఫార్మర్ల కు అవసరమయ్యే పరికరాలను సకాలంలో అందజేయాలని విద్యుత్ శాఖ అధికారులకు వెల్లడించారు. రైతులు సాగుచేసిన ప్రతి పంటకు ఈ క్రాప్ చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ ,ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు . ఈక్రాప్ చేయడం వల్ల పంట నష్టం జరిగితే ఆ రైతుకు ప్రభుత్వం నుంచి లేదా బీమా సంస్థల నుంచి నష్టం జరిగిన పంటలకు బీమా వర్తించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేసిన సంక్షేమం అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 3 వేల ఉన్న పెన్షన్ 4000 రూపాయలకు పెంచి ప్రతినెలా ఒకటో తారీఖున పేదలకు సూర్యుడు అస్తమించే లోగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు అంతేకాకుండా ఏడాదికి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నామన్నారు వీటితోపాటు నిరుద్యోగులకు మెగాడీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నామని తెలిపారు. ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 13000 చొప్పున తల్లికి వందనం కింద డబ్బులు జమ చేశామని తెలిపారు. అతి త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ కింద మొదటి దశ లో 7000 వారి ఖాతాలో జమ చేసే విధంగా ప్రభుత్వం సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అంతే కాకుండా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ సమయంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ పూర్తిగా రద్దు చేశామని తెలిపారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేపడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కొనసాగుతున్న స్వర్ణాంధ్ర సుపరిపాలన పై ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రంగనాయకులు ఎంపీడీవో ఆజాద్ , ఏఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ,అగ్రికల్చర్ హార్టికల్చర్ ,వెటర్నరీ విద్యుత్ ,వైద్య ఆరోగ్య శాఖ,ఐసిడిఎస్ ,ఇరిగేషన్ , ఉపాధి హామీ, గ్రామీణాభివృద్ధి , అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో

# ప్రతిఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలి



**నెల్లూరు,జూన్ 26,(నవభూమి)::**యువతీ, యువకుల బంగారు భవిష్యత్తును నాశనం చేస్తూ, సమాజాన్ని కలుషితం చేస్తున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో ప్రతిఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ తెలిపారు.గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి కస్తూర్బా కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు.దాదాపు 600 మందికి పైగా వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్,జెసి కార్తీక్, ఇతర అధికారులు తో కలసి "మాదకద్రవ్యాలు వద్దు ఉజ్వల భవిష్యత్తు ముద్దు" వంటి నినాదాలతో కదం తొక్కారు.అనంతరం కస్తూర్బా కళాక్షేత్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సభ నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, అందులో భాగంగా ఈగల్ టీములను ఏర్పాటు చేసిందన్నారు.అలాగే కళాశాలలో సైతం ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేయటానికి అధ్యాపకులు కృషి చేయాలన్నారు.సమాజంలో మాదకద్రవ్యాలను అరికట్టడానికి అవగాహన , నివారణ, చికిత్స ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. మాదకద్రవ్యాలను కలిగిఉన్నా,ఉత్పత్తి చేసినా, అమ్మినా,కొన్నా,రవాణా చేసినా,ఉపయోగించినా, ఎటువంటి కార్యకలాపాల్లో పాల్గొన్నా కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. దీని గురించి యువతీ యువకులకు అవగాహన ముఖ్యమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల సమాజం ఏవిధంగా ప్రభావమవుతుందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. యువతి యువకుల్లో సరదాగా మొదలై వ్యసనంగా మారి జీవితాన్ని చిదిమేసే వీటి గురించిన సమాచారాన్ని అందించే భాధ్యత అందరిపై ఉందన్నారు.ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అనర్థాల గురించి, వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాల గురించి యువతీ,యువకులు తెలుసుకోవాలన్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాలను నిరోధించటానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని, వాటి గురించిన సమాచారం అందించటానికి ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ఏర్పాటు చేసిందన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. డ్రగ్స్ రహితంగా జిల్లాగా ఉంచడంలో అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కాలేజీ జీవితం మరపురానిదని, యుక్త వయసులో చెడు వ్యసనాలకు బానిసై





భవిష్యత్తును పాడు చేసుకోవద్దని యువతకు పిలుపునిచ్చారు. యువకులకు కొత్త విషయాలపై ఉత్సుకత సహజమని, కానీ కష్టపడి చదివించే తల్లిదండ్రులు, భవిష్యత్తు గురించి ఆలోచించి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కేవలం తల్లిదండ్రులే కాకుండా, కళాశాలల అధ్యాపకులు సైతం పిల్లల వైఖరిని నిత్యం గమనించాలన్నారు.ఈ సమావేశంలో ఏఎస్ పి సౌజన్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు,ఐసిడి ఎస్ పి డి హేనా సుజన్,ఆర్ ఐ ఓ వరప్రసాద్, డ్రగ్ ఎడిషన్ నిర్వాహకులు రవీంద్ర, జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారి అయూబ్, తదితరులు పాల్గొన్నారు

## మేదరమెట్లలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**మేదరమెట్ల, జూన్ 26 (నవభూమి)** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేదరమెట్ల గ్రామంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మహమ్మద్ రఫీ నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మల్లికార్జున రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మానవహారం ఏర్పాటు చేసి చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఐ మల్లికార్జున రావు మాట్లాడుతూ, నేటి యువత ఫ్యాషన్ మోజుతో డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలవుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి యువకుడు భాగస్వామిగా మారాలి. చెడు వ్యసనాల వల్ల కుటుంబాలు విడిపోయే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి," అని సీఐ మల్లికార్జునరావు పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో సెయింట్ ఆర్నాల్డ్స్, గీతం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## పుల్లలచెరువు మండలంలో జేసీ పర్యటన



**పుల్లలచెరువు**జిల్లా సంయుక్త కలెక్టర్ రోనంకి. గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, డివిజనల్ ఫారెస్ట్ అధికారి సందీప్ కుమార్ , తాహసిల్దార్ కే వెంకటేశ్వరావు పుల్లలచెరువు మండలంలోని నరజాముల తాండ గ్రామంలో గ్రామస్తులు ఇంటి నివేశన స్థలములు మరియు బోర్లు మంజూరు కోసం చేసుకున్న దరఖాస్తులపై సంయుక్త విచారణ నిమిత్తం జేసీ పర్యటించి నివేదిక సిద్ధం చేయాలన్నారు. నరజాముల తాండలో రెవిన్యూ ల్యాండ్స్, ఫారెస్ట్ ల్యాండ్స్ ఏవనే విషయమై విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా గ్రామంలోని గిరిజన ప్రాథమిక పాఠశాలను,మరియు ఇంటి నివేశన స్థలాలను పరిశీలించారు. విచారణలో తహసిల్దార్ కే వెంకటేశ్వరరావు. మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం జూన్ 26 నవభూమి** నల్లమాడ కేజీబీవీ పాఠశాలలో 8 9 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన మ్యాథ్స్ హిందీ పాఠాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బోధించారు. పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన గణితం , సైన్స్,హిందీ పాఠ్యాంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా ఆయా పాఠ్యాంశాల్లో బోధన చేయాలని ఉపాధ్యాయినీలకు సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని అక్కడ ఉన్న సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. మరుగుదొడ్లు ,పాఠశాల ప్రాంతాలను అత్యంత శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

## ట్రైన్ కిందపడి యువకుడు మృతి





**కావలి, నెల్లూరు జిల్లా, నవభూమి :** చేతికి అంది వచ్చిన కొడుకుకి ఏమి కష్టమొచ్చిందో తెలీయదు, ఏమైందో ఎవరికి తెలీయదు ట్రైన్ కింద పడి చనిపోయి వున్నాడు. రైల్వే పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలోని ఒట్టూరు ప్రాంతానికి చెందిన పొన్నాడి జాలయ్య కొడుకు శ్రావణ్ కుమార్ (24) కావలికి వెంకటేశ్వరపాలెం రైల్వే స్టేషన్ ల మధ్య ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ వెనుక వైపు ట్రక్ పై ట్రైన్ కింద పడి చనిపోయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. శ్రావణ్ కుమార్ ఇన్ స్ట్రాగ్రామ్ లో కూడా చురుకుగా ఉంటునట్లు, ఆటో నడుపుకుంటూ బతుకుతున్నట్లు సమాచారం. తండ్రి జాలయ్య చిట్టీ లు వేస్తూ వడ్డీలకు ఇస్తూ అప్పులపాలైనట్లు తెలుస్తుంది?!. తండ్రి అప్పుల వల్ల కారణం కాదని కూడ వినిపిస్తుంది. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు జిఆర్పీ ఎస్సై రమాదేవి తెలిపారు.

## ఉప్పలగుప్తం ఘనంగా ఎమ్మెల్యే ఆనందరావు జన్మదిన వేడుకలు

**ఉప్పలగుప్తం (నవభూమి)**అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు పుట్టిన రోజు సందర్భంగా ఉప్పలగుప్తం దేవిసెంటర్ నందు కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం కాసు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిక్కం పెద్దబ్బులు , మండల అధికారి ప్రతినిధి రవణం మధు, నీటి సంఘం అధ్యక్షులు మోటూరి రవిశంకర్, తెలుగు యువత అధ్యక్షులు చిక్కం ఉమేష్ , జనసేన నాయకులు చిక్కం భీముడు, చిక్కం బాబ్జి గాలిదేవర సురేష్ కుమార్ , జనసేనగ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం వెంకటకృష్ణ సలాది శ్రీను, ,మధుర ప్రతాప్, చిక్కం సూర్య మోహన్, నాగులపల్లి పాపయ్య రాజు, కుంచె మోహన్, తాళ్ల శ్రీను, సలాది గణపతి, తాళ్ల రవి, న వుండ్రు శ్రీను , గుత్తుల సూరిబాబు,బిక్కిన ఏసు, సలాది తాతారావు, సల్లాది శివ గాలి దేవర రాంబాబు, జనిపల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



## కురిసింది వాన



**ఏలూరు నవభూమి** : జిల్లాలో బుధవారం మధ్యాహ్నం నుంచి జోరు వాన కురిసింది. ఈదురు గాలులు, ఉరుములు, పిడుగులలో కూడిన భారీ వర్షాలు పలు చోట్ల కురిశాయి. వర్షాలతో వరి నారుమడు లు, నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆక్వా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఎడతెరపిలేని వర్షంతో జనజీవనం స్థంభించింది. రహదారులు చిత్తడిగా తయారయ్యాయి. ఏలూరు నగరంతోపాటు జంగారెడ్డిగూడెం, నూజివీడు, చింతలపూడి పట్టణాలు, మండల కేంద్రాలలో ప్రధాన రహదారులపై జనసంచారం తగ్గింది. ఏలూరు నగరంలో డ్రెయిన్లలో నీరు రహదారులపై చేరడంతో నగర ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం నుంచి కుండపోతగా వర్షం పడింది. బుట్టాయగూడెం మండలం లో చెరువులు, వాగులు, పంట కాల్వలు, పొలాల్లో వర్షపు నీరు చేరింది. జంగారెడ్డిగూడెం పట్టణంలో లోతట్టు ప్రాం తాలు జలమయం అయ్యాయి. డ్రెయినేజీలు పొంగి ఇళ్లు, దుకాణాల్లో వర్షపు నీరు చేరింది. ఊర చెరువు ప్రాంతంలో ప్రధాన రోడ్డుపై మోకాలి లోతు నిలిచింది. గాంధీ బొమ్మ సెంటర్, ఏలూరు, శ్రీనివాసపురం, అశ్వారావుపేట రహదారులపై భారీ గుంతలు వర్షంతో గోతులన్నీ నిండిపోయి వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారు. జీలుగుమిల్లిలో జోరు వానతో చెరువు ఆయకట్టు రైతులు వరి సాగు ముమ్మరం చేశారు.

## మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు అంధాకారం- ఎస్సై సూర్య ప్రకాష్ రెడ్డి





**అనంతసాగరం- నవభూమి** : మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు అంధాకారం అవుతుందని మాదక ద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని అనంతసాగరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాలు మరియు అక్రమ రవాణా నివారణ దినోత్సవ సందర్భంగా గురువారం ఎస్సై సూర్య ప్రకాశ్ రెడ్డి పాఠశాలవిద్యార్థులతోకలిసి స్థానిక బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాల అలవాటు వలన యువత భవిష్యత్తు సర్వనాశనం అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మాధవ్యాల అక్రమ రవాణాను అరికట్టడానికి తమ వంతుగా పోరాటం చేయాలని, తల్లిదండ్రులు విద్యార్థులకు అవగాహన పరచాలని గంజాయి డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి ఉందని తెలిపారు. మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చోటుచేసుకున్న పోలీసు వారికి తెలియపరచాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపిటీయఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**అనంతసాగరం- నవభూమి** : అనంతసాగరం మండలంలోని రేవూరు, కొత్తపల్లి, అనంతసాగరం,ఉప్పలపాడు, చిలకలమర్రి, సోమశిల కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో ఏపిటీయఫ్ అనంతసాగరం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఏపిటియఫ్ విశేష సేవలకు ఆకర్షితులై ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో సభ్యత్వం పొందడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ కరీం మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి అమలు చేయాలనీ, పెండింగ్ డిఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటీయఫ్ బాధ్యులు రమణారెడ్డి, మహబూబ్ బాషా, ప్రసాద్, సందాని, ముజీబ్, షఫీ, గోపి, ప్రభుకుమార్, అంజిద్, రత్నా రెడ్డి,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జగన్నాథ స్వామి రథయాత్ర ఉత్సవాలు



**మాడుగుల జూన్ 27 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో కొలువై ఉన్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి.నేటి నుంచి మొదలైన జగన్నాథ స్వామి వారి ఉత్సవాలు జూలై 6 వ తేది తో ముగుస్తాయి.ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు పండా నూకరాజు మాట్లాడుతూ ఈరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి , సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారి రథయాత్ర ప్రారంభిస్తామని ఆయన అన్నారు.జగన్నాథ స్వామి వారి రథయాత్ర కార్యక్రమానికి నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి హాజరవుతారని చెప్పారు. అలాగే గ్రామం లో భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని , స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి , స్వామి వారి రథయాత్ర లో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## శాసనసభ్యులు ఆనందరావు జన్మదిన వేడుకలు



**ఉప్పలగుప్తం (నవభూమి)** చినగాడవల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే ఆనందరావు జన్మదిన వేడుకలు పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు అరిగెల నానాజీ, పాల్గొని కేక్ కటింగ్ చేసి ఒకరు ఒకరు స్వీట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ నిమ్మకాయల రాము, గుర్రాల నాగు, గుర్రాల దుర్గాప్రసాద్, జనసేన నాయకులు నూకలరాజా, పేయ్యల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు

### ముత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను సమాజంలో పూర్తిగా నిర్మూలించినప్పుడే

# యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది

### స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్

**బాపట్ల – నవభూమి** : ముత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను సమాజంలో పూర్తిగా నిర్మూలించినప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా "నషా ముక్త్ భారత్" కార్యక్రమం గురువారం బాపట్లలో జరిగింది. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీసులు, వివిధ శాఖల సమన్వయంతో బాపట్ల పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీని పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి జెండా ఊపి ప్రారంభించారు. మాదకద్రవ్యాలను వినియోగించరాదంటూ ర్యాలీలో పాల్గొన్న యువత ప్లకార్డులు చేతబూని పెద్ద పెట్టున నినదించారు. మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం కూడలిలో మానవహారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.గంజాయి ఉత్పత్తి, వాడకం, విక్రయం రవాణా చేయడం నేరమని పార్లమెంటు సభ్యులు కృష్ణ ప్రసాద్ అన్నారు. కొంతమంది వ్యక్తులు చిన్నారులు, యువతనే లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నారని చెప్పారు. సంఘ విద్రోహశక్తులు అక్రమార్జన కోసం పిల్లలకు బలవంతంగా అలవాటు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి దుశ్చర్యలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ప్రభుత్వ విధుల్లో ఉన్నప్పుడు సాధించిన విజయాలను ఆయన గుర్తు చేసుకున్నారు. మంచి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాపట్లలో గంజాయి ఉత్పత్తి, విక్రయాలు, వినియోగాలను పూర్తిగా అరికట్టినట్లు చెప్పారు. వాటి బారిన పడకుండా మన పిల్లలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు తగినట్టుగా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలంటే మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలన్నారు. సంఘవిద్రహశక్తులే మన పిల్లల భవిష్యత్తును పాడు చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలతో కలిగే నష్టాన్ని తెలుసుకుని వాటిని వ్యతిరేకించాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత బానిసలై జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం మేరకు మాదకద్రవ్యాలకు బాపట్ల జిల్లా చోటు ఇవ్వరాదన్నారు. ఇందుకొరకే ప్రజలను విస్తృతంగా చైతన్య పరుస్తున్నట్లు వివరించారు. బాపట్లను నషా ముక్త్ జిల్లాగా నిలపడానికి అందరూ కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాలు తయారీ, వినియోగం, రవాణా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు. కొందరు తమ స్వలాభం కొరకు విద్యా సంస్థలను లక్ష్యంగా చేసుకుని విక్రయాలు సాగిస్తున్నారన్నారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యం, జీవితం కృంగిపోతుందని, నైతిక విలువలు లేని వ్యక్తులుగా అశాంతితో నేర ప్రవృత్తిలోకి వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలలో చైతన్యం రావాలి, ఆరోగ్యకరమైన మంచి సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞపూనాలని ఆయన సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలను పూర్తిగా నిర్మించే బాధ్యత పోలీసులపై ఉందని వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మంచి సమాజ నిర్మాణం కొరకు విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే చెడును విడిచి పెట్టడం, మంచి విషయాలపై పిల్లలకు మార్గ నిర్దేశం








చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో గంజాయి వంటి మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి చెప్పారు. ప్రజలలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో అందరిని సమీకరించుకుని పెద్ద ఎత్తున ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాపట్ల పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఐదు వేల మందికి పైగా విద్యార్థులు, యువత, ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకం అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో 80% మేర గంజాయి కేసులు తగ్గాయన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు జిల్లాలో ఈగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు ఆలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించినా, విక్రయించినట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ చంద్రబాబు లక్ష్యం

**అనంత పురం జూన్ 26 నవభూమి** గంజాయి వద్దు...జీవితమే ముద్దు అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నివారణ దినోత్సవం సందర్భంగా సత్యసాయి జిల్లా పుట్టపర్తి పోలీసుల ఆధ్వర్యంలో యువత మరియు విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. అంతకు ముందు పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ ఆలయం వద్ద నుంచి సత్యసాయి జిల్లా పుట్టపర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నివారణ మరియు విముక్తి కార్యక్రమంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రత్న, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,పుట్టపర్తి ,కదిరి ఆర్డిఓ లు సువర్ణ , శర్మ తోపాటు జిల్లా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్టాండ్ విద్యాగిరి కలెక్టరేట్ ఎనుముల పల్లిలోని గణేష్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. యువత గంజాయి ,మాదక ద్రవ్యాల మత్తులో పడి విలువైన జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని వారి ప్రవర్తిస్తున్న తీరుపై గమనిస్తూ ఉండాలని యువత తల్లిదండ్రులకు సూచించారు. యువత చెడు మార్గంలో పయనిస్తే ఆ బాధ్యత వారి తల్లిదండ్రులపై పడుతుందని హెచ్చరించారు. పిల్లలు ఏం చేస్తున్నారో గమనించి వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ను మాదకద్రవ్య రహిత కేంద్రంగా మారుస్తున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దని సూచించారు. గంజాయి మద్యం వంటి మత్తులో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అందుకు తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. యువతీ, యువకుల ప్రవర్తన పట్ల వారి కుటుంబ సభ్యులు నిత్యం గమనిస్తూ పిల్లల నిత్య జీవితాల్లో గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గంజాయి ,డ్రగ్స్ నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణా వాడకంపై పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపే విధంగా పోలీసులకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చారని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి డ్రగ్స్ బారినపడి అనేక హింసాత్మక ఘటనలు నేరాలు ,రౌడీయిజం ,దౌర్జన్యాలు జరిగాయని గుర్తు చేశారు. గంజాయి డ్రగ్స్ బారిన పడితే ఆ యువత జీవితం పూర్తిగా నాశనం అవుతుందని హితవు పలికారు. మాదకద్రవ్యాలకు ఎవరు బానిసలు కాకుండా దూరంగా ఉండి తమ జీవితాలకు చక్కని బాట వేసుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ ,గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. డ్రగ్స్ ,గంజాయికి ,యువత ఎంతో దూరంగా ఉండాలని సూచించారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత మంచిగా తమ జీవితాలను కొనసాగించాలని కోరారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ, గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలపై పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. అసాంఘిక శక్తులపై పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపుతోందని గుర్తు చేశారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడితే వారి జీవితాలు నేరమయంగా మారి ఆ జీవితాలు పూర్తిగా నాశనం అవుతాయని పేర్కొన్నారు. గంజాయి వద్దు ...జీవితం ముద్దు అని కార్యక్రమంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో కళాశాల్లో యువతకు ,విద్యార్థులకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండాలంటే గంజాయి ,డ్రగ్స్ తో పాటు మద్యం వాటికి యువత పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పోలీసు అధికారులు జిల్లా ఎస్పీ , డి.ఎస్.పి విజయ్ కుమార్ , సిఐలు సునీత నరేందర్ రెడ్డి సురేష్ , మారుతి శంకర్ , ఎస్సైలు లింగన్న మల్లికార్జున్ రెడ్డి , కృష్ణమూర్తి , స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు సామకోటి ఆదినారాయణ , బోయ రామాంజనేయులు , రామారావు లక్ష్మీపతి , గంగాధర్ నాయుడు ,గంగాధర్ , నరసింహులు , శ్రీనివాసులు ,కన్వీనర్లు శెట్టివారి జయ చంద్ర, మెలే శివశంకర్ ,గోపాల్ రెడ్డి విజయ్ కుమార్ ,వలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ మల్లి రెడ్డి ,యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.







## అభిమానుల మధ్య పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు









**నెల్లూరు,జూన్ 26,(నవభూమి)::** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నెల్లూరు నగరంలోని రాంజీ నగర్ లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రాంతమంతా ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభిమానులతో కిటకిటలాడింది.భారీ గజమాలతో,శాలువాలతో ఘనంగా సత్కరించి.. నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాలలో కేక్ కట్ చేసి.. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి.. పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి పెద్ద ఎత్తున అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర కార్యాలయంలో యువత, అభిమానులు భారీ ఎత్తున చేరుకొని.. రక్తదానం చేసి.. రక్తదాతలందరూ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి.. భారీ ఎత్తున యువత, అభిమానులు రక్తదానం చేసి.. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర నియోజకవర్గం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్‌లో నేటి నుంచి ఆధార్ సేవలు



**మాడుగుల జూన్ 27 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఇండియన్ బ్యాంక్ లో నేటి నుంచి ఆధార్ సేవలు పునఃప్రారంభిస్తునట్లు నిర్వహకులు ఆధార్ ఇన్చార్జి జెర్రిపోతుల రాజు , ఆధార్ ఆపరేటర్ పడాల వంశీ గురువారం సాయంత్రం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా టెక్నికల్ ఇష్యూస్ కారణంగా నిలిచిపోయినట్లు వారు తెలిపారు. ఈ ఆధార్ సేవలు నేటి నుంచి బ్యాంక్ మేనేజర్ నాగేశ్వర రావు , అసిస్టెంట్ మేనేజర్ జయరాం చేతుల మీదుగా ప్రారంభిస్తామని వారు చెప్పారు.కావున మండలం లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి చింతమనేని సహాయం



**దెందులూరు జూన్ 26 నవభూమి** గాలివాన వీచిన ఈదురు గాలులకు గాలాయగూడెం గ్రామములోని ఎస్.సి ఏరియా కాపురస్తులైన శ్రీ పెండ్లి ఇస్సాక్ తండ్రి మిస్సకు అనువారు రేకుల షెడ్డు పై తాడి చెట్టు పడుట వలన ఇంటి పై కప్పు నందు రేకులు పగిలినవి మరియు సదరు పెండ్లి ఇస్సాక్ అనువారికి గాయాలు అయిన వారిని ఈ రోజు దెందులూరు శాసన సభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ పరామర్శించి నిత్యావసర సరుకులు పంపిణీ చేయుట జరిగినది, సదరు కార్యక్రమము నందు దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు,తహసిల్దార్ సుమతి , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానంద రాజు , పూజారి శ్రీనివాసరావు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు.ఏనుగు రామకృష్ణ దెందులూరు వారు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనుట జరిగినది